# హజ్ గైడు – 5. తిరుగు ప్రయాణం

﴿ دليل الحاج - ٥ : رحلة العودة ﴾

[ తెలుగు – Telugu – تلغو ]

dalil-alhaj.com


**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్వీమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్



2010 - 1431

islamhouse.com

# ﴿ دليل الحاج - ٥ : رحلة العودة ﴾

« باللغة التلغو »

dalil-alhaj.com

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

2010 - 1431

islamhouse.com

# హజ్ గైడు – 5. తిరుగు ప్రయాణం

**హజ్ యాత్రికుని తిరుగు ప్రయాణం:**

ప్రయాణంలో ఎత్తుగా ఉండే కొండ ప్రాంతాల ద్వారా ప్రయాణిస్తున్న ప్రతిసారి అల్లాహు అక్బర్ అని మూడు సార్లు పలుకవలెను. ఆ తరువాత ఇలా పలకవలెను: ("మేము మరలుతున్నాము, పశ్చాత్తాప పడుతున్నాము, అల్లాహ్ నే స్తుతిస్తున్నాము మరియు ఆరాధిస్తున్నాము – ఆయన వాగ్దానం సత్యమైనది, ఆయన తన దాసునికి విజయాన్ని ప్రసాదించినాడు మరియు (ఆయన దాసుడు) ఒంటరిగానే అవిశ్వాసుల శత్రుసైన్యాలను పరాజయం పాలు చేసినాడు.)

హజ్ యాత్రికుడు తన తిరుగు ప్రయాణం గురించి ముందుగా తన కుటుంబానికి తెలియజేయవలెను. అలా గాక, హఠాత్తుగా ఇంటికి చేరుకోవడం నిషేధించబడినది. తన స్వంత ఊరు సమీపించినపుడు హజ్ యాత్రికుడు ఇలా పలకవలెను: "ఓ అల్లాహ్! నేను దీని శుభాన్ని కోరుతున్నాను, దీని ప్రజల శుభాన్ని కోరుతున్నాను మరియు దీనిలో ఉన్న మంచిని కోరుతున్నాను. మరియు దీని చెడు నుండి నన్ను కాపాడు, దీని ప్రజల చెడు నుండి నన్ను కాపాడు మరియు దీని ఉన్న చెడు నుండి నన్ను కాపాడు. ఓ అల్లాహ్! దీనిలో మాకు సుఖసంతోషాలను మరియు ఉపాధిని ప్రసాదించు. ఓ అల్లాహ్! దీని యొక్క ఫలాలను మాకు ప్రసాదించు మరియు దీని యొక్క రోగాల నుండి మమ్ము కాపాడు మరియు దీని ప్రజల కొరకు మమ్మల్ని ఉల్లాసకరంగా చేయుము మరియు దీని నివాసులను మా కొరకు ఉల్లాసకరంగా చేయుము."

స్వంత ఊరు చేరుకోగానే వీలయితే ఇంటి దగ్గరి మస్జిదుకు పోయి, రెండు రకాతుల నమాజు చేయవలెను. నమాజు అయిష్టమైన సమయాల గురించి జాగ్రత్త వహించవలెను. ఆ తరువాత ఇంటికి చేరుకోవలెను. తన యాత్ర సాఫల్యవంతంగా పూర్తి చేయించినందులకు అల్లాహ్ ను స్తుతిస్తూ మరియు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, రెండు రకాతుల నమాజు చేయవలెను.

హజ్ యాత్ర నుండి మరలి వస్తున్న వారితో ఇలా పలకటం మంచిది: "మీ హజ్ ను అల్లాహ్ స్వీకరించుగాక, మీ పాపాలను అల్లాహ్ మన్నించు గాక మరియు మీరు చేసిన ఖర్చుకు తగిన ప్రతిఫలం ప్రసాదించుగాక".

దీనికి జవాబుగా హజ్ యాత్రికుడు ఇలా పలకవలెను: "అల్లాహ్ మమ్ముల్ని మరియు మిమ్ముల్ని క్షమించుగాక".

హజ్ యాత్రికుడు హజ్ నుండి మరలి వచ్చిన తరువాత, హజ్ యాత్రకు వెళ్ళనప్పటి స్థితి కంటే ఉత్తమంగా ప్రవర్తించవలెను. అతనిలో లేదా ఆమెలో స్పష్టమైన మంచి మార్పులు కనబడవలెను. మంచి అలవాట్లు పెరుగవలెను. చెడు అలవాట్లకు దూరంగా ఉండవలెను. ఇలాంటి మంచి మార్పు అతని లేదా ఆమె హజ్ స్వీకరించబడినది అనడానికి ఒక సంకేతంగా భావించవచ్చును.